విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 18 నవంబర్ 2023 8పేజీలు

జనసేనతో కలిసే ఎన్నికలకు : దగ్గుబాటి పురందేశ్వరి

ఏపీలో కుంభకోణాలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచింది -రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంసక రాజకీయాలు నడుస్తున్నాయి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలంగడుపుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం దారుణమన్నారు. నెల్లూరులో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నఅన్ని కార్యక్ర మాలకు కేంద్రమే నిధులిస్తోంది. వైసీపీ ప్రభుత్వం సొంతంగా

2లో

చుక్కల భూములకు పట్టాల పంపిణీ: మంత్రికాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా, ప్రజలకు, రైతులకు మంచి చేయడమే కొలమానంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసైన్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ భూములు, ఇనాం, చుక్కల భూములకు పట్టాల పంపిణీ, పేదలకు భూ పంపిణీ, భూ హక్కులు కల్పించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూజివీడులో లాంఛనంగా ప్రారంభించగా, జిల్లాకు సంబంధించి పొదలకూరులో పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ హరి నారాయణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. పొదలకూరుమండలానికిసంబంధించి 4372 మంది లబ్ధిదారులకు 6819 ఎకరాల భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లుచెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా భూములను పంపిణీ చేసి, రైతుల మధ్య విభేదాలు సృష్టించారని, తమ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా అర్హత గల పేద రైతులందరికీ భూములను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల 24 వేల 709 కుటుంబాలకు ఈ పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 5517 మందికి 6507 ఎకరాల భూమికి కొత్త అసైన్మెంట్ పట్టాలు, 20 ఏళ్లుగా అసైన్మెంట్ భూములని సాగు చేసుకుంటున్న 21415 రైతులకు 37863 ఎకరాల భూములకు, 1407 రైతులకు 2565 ఎకరాల చుక్కల భూములకు, భూ కొనుగోలు పథకానికి సంబంధించి 1446 మంది రైతులకు 971 ఎకరాల భూములకు, 61 ఎకరాల ఇనాం

2

సరెండర్ చేయాల్సింది జేడీఏను కాదు మంత్రుల్ని :మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అక్రమాలకు పాల్పడిన ఇరిగేషన్ అధికారులనువదిలేసి నిజాయతీగా ఈ క్రాఫ్ వివరాలు వెల్లడించిన జేడీఏను సరెండర్ చేయడం బాధాకరం అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు శుక్రవారం నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమశిల పరిధిలో జరిగిన నీటి వృథాతో రూ.2700 కోట్ల విలువైన 13.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడిని రైతులు నష్టపోయారు ఈ నష్టానికి జిల్లా మంత్రి, ఇన్ చార్జి మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు బాధ్యత వహించాలి. రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి నెల్లూరు జిల్లాలో జరిగిన నీటి వృథా, కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు చూపి వందల కోట్లు భోంచేసిన వ్యవహారంపై విచారణ జరిపించాలని సీఎం జగన్ రెడ్డికి లేఖ రాస్తున్నా అని చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.రైతులు, రైతులు అని కోతలు కోసే సీఎం జగన్ రెడ్డి ఈ విషయంలో చర్యలు తీసుకుని అన్నదాతలపై తనకున్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అనిచంద్రమోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు మంత్రులు కాకాణి అంబటి కలిసి నెల్లూరు జిల్లా 70 ఏళ్ల చరిత్రలో రైతులు తొలిసారిగా మొదటి పంటకు నీటిని వెతుక్కునే పరిస్థితి తెచ్చారు ఈ ఏడాది రెండో పంట సందర్భంగా 40 టీఎంసీల నీటిని లక్ష ఎకరాలకే వినియోగించారు. అక్కడ 30 టీఎంసీల నీటిని వృథా చేసేశారు మొదటి పంటలో సోమశిల కింద 15 టీఎంసీలు, మొన్న సీజన్ లో కండలేరు కింద 10 టీఎంసీలు వృథా అయ్యాయిమొత్తంగా సోమశిల జలాశయం కింద 45 టీఎంసీలు, కండలేరు కింద 10 టీఎంసీలు వృథాగా బురదలో కలిసిపోయాయి. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సోమశిల నుంచి 43 టీఎంసీల నీటిని అధికారికంగా వదిలారు అంబటి రాంబాబు పర్యవేక్షణలోని ఇరిగేషన్ అధికారులేమో 3.11లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలోని వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జిల్లాలో 97 వేల ఎకరాల పంట మాత్రమే పండించారని వివరాలు వెల్లడించారుసీఎం జగన్ రెడ్డి సొంత పత్రికలోమాత్రం 1.05 లక్షల ఎకరాల్లో రెండో పంట పండించారని అక్టోబర్ 2వ తేదీన రాశారు నీటి వృథాపై ఐఏబీ సమావేశంలో పరువు పోగొట్టుకుని, రైతులు, ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి

2

బీసీలకు వైసీపీ ప్రభుత్వం నమ్మకద్రోహం

బీసీ నేతల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నెల్లూరు నగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో టిడిపి నెల్లూరు జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నమ్మకద్రోహం పై కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్‌లు హాజరయ్యారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అనేక తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బీసీలు ఇంకా అభివృద్ధి చెందాలి. దీనికి ప్రభుత్వాల తోడ్పాటు ఉండాలిఎవరి నాయకత్వంలో బీసీ లు అభివృధి చెందారో, ఎవరి నాయకత్వంలో బీసీ లు వెనుకబడ్డారో అందరూ ఆలోచించాలి.బీసీ నాయకులను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. 18 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు..ఎన్ని తప్పులైనా చేయండి. కానీ నా నాయకత్వాన్ని సమర్థించండి అని వైసీపీ నాయకులను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారు.ప్రతి జిల్లాకు స్థిరమైన బీసీ నాయకులు ను తయారుచేసిన ఘనత టీడీపీ ది. వైసీపీ లోబీసీలు ఎదిగే పరిస్థితిలేదు..బీసీ లకు ప్రత్యేక కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. జగన్ మోహన్ రెడ్డి నామమాత్రపు కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి వాటిని నిర్వీర్యం చేశారు.ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూబీసీ భవన్ నగరంలోనే ఉండాలని నగర నడిబొడ్డులో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మానించదలిచాం. చేసే మనసు ఉండే నాయకుడు ముఖ్య మంత్రిగా ఉండబట్టి అది సాధ్యమైందన్నారు. టీడీపీ హయాంలో ప్రతి జిల్లాకు బీసీ భవన్ మంజూరు చేశారు. టీడీపీ వేసిన శిలాఫలకాన్ని పగలగొట్టడం తప్ప వైసీపీ బీసీ లకు చేసిందేమీ లేదు. టీడీపీ హయాంలో కుల వృత్తుల వారీగా వారికి స్థలాలు కేటాయించారు.అనీల్ కుమార్ బీసీ మంత్రి గా ఉండి జిల్లాలో బీసీ భవన్‌ను పూర్తి చేయలేకపోయారు. 75 వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే అడిగే ధైర్యం వైసీపీ నాయకులకు లేదు.దారి మళ్లించిన నిధులు వెనక్కి ఇచ్చి బీసీ లకు ఖర్చు పెట్టాలని, కేంద్ర మంత్రివర్గంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని డిమాండ్‌తో తీర్మానం చేశాం.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.టీడీపీ హయాంలో చేతి వృత్తులవారిస్వయంఉపాధి పెంచడానికి ఆదరణ పథకాన్ని తీసుకుని వచ్చాం. ఆధునిక పరికరాలు అందించాం.వైసీపీ వారు పని ముట్లను తుప్పు పట్టించారే తప్ప ప్రజలకు ఇవ్వలేదు. బీసీ కులాలు అన్ని కలిసి పూల తోటలా అందంగా కనిపించాలి. అందరం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. బీసీలకు ప్రాంతాల వారీగా వేర్వేరు సమస్యలు ఉన్నాయి. బీసీ లకు అండగా టీడీపీ ఉంటుంది. బీసీలకుఎప్పుడు అందుబాటులో

2

తీవ్ర వర్షాభావంతో అన్నదాతల ఆక్రందనలు

కండలేరు-బండేపల్లి కింద రబి సీజన్‌కు గండం

తుఫాన్ వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపులు

విశాలాంధ్ర- మనుబోలు : తీవ్ర వర్షాభావం రైతులకు శాపంగా మారింది. ఈ ఏడాది రబి సాగు ప్రశ్నార్థకమైంది. కండ్లేరు బండేపల్లి కింద రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా అయోమయంగా మారింది. తెలుగు గంగా జలాశయం నుండి కండలేరుకు పూర్తిగా సాగునీరు నిలిపేశారు. ఫలితంగా కండలేరు లో చుక్కా నీరు కనిపించడం లేదు. ఎగుదాల తెలుగు గంగ జలాశయం ఉన్న రైతులకు నిరుపయోగంగా మారింది. ఇక బండేపల్లి బ్రాంచ్ కాల్వ కింద పరిస్థితి మరి దారుణంగా ఉంది. సోమశిల జలాశయంలో నీరు వచ్చే పరిస్థితి కనిపించలేదు. ఇదే నవంబర్ నెలలో గత ఏడాది నారు మళ్ళు చల్లకాలు. నాట్లతో కనిపించిన మగాని భూములు ఈ ఏడాది ఇప్పుడు బీడుగా దర్శనమిస్తున్నాయి. ఎక్కడ చూసినా రైతుల్లో ఆందోళన. నిరాశ నిస్పృహ. జిల్లా సాగునీటి సలహా మండలిలో జరిగిన సమావేశంలోస్పష్టమైన సమాచారం లేక రైతులుఆందోళనలో ఉన్నారు.కండలేరు కింద అక్కడక్కడ కొందరు నారు ముళ్ళు పోసుకున్నారు. బోర్లు ఫిల్టర్ పాయింట్ల కింద సేద్యం చేసుకుంటున్నారైతులుముందు మిగిలారు.తెలుగు గంగ సోమశిల జలాశయం నమ్ముకున్న రైతులకు మొండి చేయ్యి మిగిలింది. ఇక కార్తుల్లో వర్షాలు తుసుమన్నాయి.చిత్త స్వాతి కార్తుల్లోవాన జాడే లేదు.విశాఖ కార్తి ఈనెల 20 కి ముగుస్తుందని ఈ కార్తి పైన రైతన్నలు నమ్మకం పెట్టుకుని ఉన్నారు.ఈ కార్తికి రెండు రోజులే గడువు ఉండడంతో రైతులకు ఈ కార్తి మీద ఆశలుసన్నగిల్లాయి.ఇక బంగాళాఖాతంలో తుఫాను కోసమే రైతుల ఎదురుచూస్తున్నారు. గత పది సంవత్సరాల నుండి ఎప్పుడు ఈ పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం మీద ఆధారపడిన వ్యవసాయ కూలీల కుటుంబాలు ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. కరువు చాయలు మొదలయ్యాయి. 63 శాతం లోటు వర్షపాతంప్రభుత్వానికి సంకటంగా మారింది.ఇప్పుడు ప్రభుత్వానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులు పెద్ద సమస్యగా తయారయ్యాయి. జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావం చర్చనీయాంశమైంది.

జనసేనతో కలిసే ఎన్నికలకు

పని ఒక్కటీ లేదు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు ఇవ్వడం లేదు. రోడ్ల పరిస్థితిపై సోషల్ మీడియాలో జోకులు వస్తున్నాయి. రైతులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయి. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాం అని పురందేశ్వరి నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులన్నీ కేంద్రం నిధులతోనే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాయని అదేవిధంగా కేంద్రంలో తిరిగి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే అధికారాన్ని చేపట్టడం సత్యమని భారత దేశంలో బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ తో పాటు అన్ని రాజకీయ పార్టీలు కూటమిగా ఏర్పడిన బిజెపిని ఓడించలేవని పురందేశ్వరి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు పలువురు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా పర్యటనకు బిజెపి రాష్ట్ర అధ్యక్ష హోదాలో తొలిసారిగా విచ్చేసిన పురందేశ్వరి నగరంలోని రైల్వే స్టేషన్లో చేపడుతున్నటువంటి పనులను పర్యవేక్షించి అనంతరం జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు

చుక్కల భూములకు పట్టాల పంపిణీ: మంత్రికాకాణి

కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 6507 ఎకరాల భూములకు అసైన్మెంట్ పట్టాలు అందజేస్తుండగా, అత్యధికంగా 80 శాతం సర్వేపల్లి లో 5023 ఎకరాల భూములకు పట్టాలను అందిస్తున్నట్లు చెప్పారు. రేపటి నుంచి మండలాల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని మంత్రి చెప్పారు. భూములు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం గా వివరించారు. రైతుల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు ఒకే ఒక్క జీవోతో పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు పట్టాలు అందించేందుకు ఎంతో కృషి చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు అందించడమే కాకుండా రెవెన్యూపరంగా అన్ని సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంకా 6వేలమందికి అసైన్మెంట్ పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే జిల్లాలో 46 వేల చుక్కల భూములకు పట్టాలు మంజూరు చేశామని, ప్రస్తుతం మరో 2500 ఎకరాల భూములను 22ఎ జాబితా నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అర్హత గల రైతులందరికీ హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డిఓ మలోల, తాసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

సరెండర్ చేయాల్సింది జేడీఏను కాదు మంత్రుల్ని :మంత్రి సోమిరెడ్డి

చివరకు జిల్లా వ్యవసాయ అధికారిని బలిచేశారు. ఇరిగేషన్ అధికారుల మాదిరిగా తప్పుడు లెక్కలు ఇవ్వలేదని ఆయనను సరెండర్ చేసి యుద్ధప్రాతిపదికన రిలీవ్ చేసేశారు వ్యవసాయ శాఖ మంత్రిని సరెండర్ చేయాల్సిందిపోయి జేడీఏనుసరెండర్చేయడందురదృష్టకరం ఇరిగేషన్ శాఖలోని అన్ని విభాగాల కింద పనులు చేసినట్టు చూసిరా.1500 కోట్లు తినేశారు. ఇంత నష్టానికి కారణమైన మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబును సరెండర్ చేయాలని సీఎం జగన్ మోహన్ రెడ్డికి లేఖ రాస్తున్నాను రైతులు, రైతులు అంటూ కోతలు కోయడం జేడీఏను సరెండర్ చేసిన జిల్లా అధికారులకు ఇరిగేషన్ ఈఈపై చర్యలు తీసుకునే దమ్ము, కాలువల్లో వందల కోట్ల స్వాహాపై విచారణ జరిపించే ధైర్యం లేదు ఇన్ చార్జి మంత్రి అంబటికి దాస్సులేసేందుకు సమయందొరుకుతుంది కానీ, తగలబడిపోతున్న నెల్లూరు జిల్లాలో ఒక్కఅరగంటసమీక్షనిర్వహించడానికి తీరిక లేకుండా పోయింది.వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ఈ అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోము. విచారణ జరిపి కటకటాలు లెక్కపెట్టిస్తాం చంద్రమోహన్ రెడ్డి అన్నారు

బీసీలకు వైసీపీ ప్రభుత్వం నమ్మకద్రోహం

నాయకుడు చంద్రబాబు. పార్టీనేతలకే అందుబాటులో ఉండని నాయకుడు జగన్ మోహన్ రెడ్డి. రాక్షస ప్రభుత్వాన్ని ఎదిరించే పార్టీ టీడీపీ మాత్రమే. రాక్షస ప్రభుత్వాన్ని ఎదుర్కునేందుకు అఖిల పక్షాలు ముందుకు వచ్చాయి.చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి ఉంది. అందరం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని బీసీ ల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం..రైతులు కూలీలు అందరూ తెలిపిన సమస్యలను చంద్రబాబుకు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తాం.సమావేశంలో వివిధ పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మండల రైతులతో ఇరిగేషన్ అధికారుల సమావేశం

చుక్కనీరు వృధా కాకుండా సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర:- మనుబోలు: ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, రైతులు, కలిసికట్టుగా ఒక చుక్క నీరు వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. మనుబోలు మండల రైతులతో ఇరిగేషన్ అధికారులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి సాగుకు నీటి విడుదల విషయమై సుదీర్ఘ చర్చ సాగింది. ఈ సందర్భంగా కండలేరు ఆయకట్టు కింద రైతుల కోరిక మేరకు జిల్లా కలెక్టర్ మంత్రి కాకాని స్పందించి ఈ సీజన్ కు రెండు టీఎంసీలు విడుదల చేసేందుకు రంగం సిద్ధంచేస్తోందని తెలిపారు. రెండు టీఎంసీలను ఇరిగేషన్ వ్యవసాయ శాఖ రైతులు కలిసికట్టుగా ఒక చుక్క నీరు వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటగా 250 కీసక్కులు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. రైతులు అధికారులు ఒక తాటిపై వచ్చి కార్యచరణతో రెండు టీఎంసీల సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల రైతులు, ఇరిగేషన్ అధికారులు, డి ఈ. కెవి విజయభాస్కర్ రెడ్డి, ఏఈలు వేమయ్య, ప్రసాద్, ఏవో జహీర్, కళారాణి ,తదితరులు పాల్గొన్నారు.

కొండయ్య తోపులో అధ్వాన పరిస్థితులు

మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని కొండయ్య తోపులో అధ్వాన పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటో డివిజన్లోని కొండయ్య తోపు గిరిజన కాలనీ ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ కొండయ్య తోపు గిరిజన కాలనీలో 175 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. కనీసం వీధి దీపాలు కూడా లేవని అధ్వాన పరిస్థితుల మధ్య గిరిజనులు కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అటవీ శాఖ అధికారులు కొండయ్యతోపు ప్రాంతాన్ని ఖాళీ చేయాలని గిరిజను లకు రూకం జారీ చేశారని పేర్కొన్నారు. ఉన్నఫళంగా గిరిజను లను కాలనీ ఖాళీ చేసి వెళ్ళమంటే ఎక్కడికి వెళ్తారని ఆయన ప్రశ్నించారు. ప్రత్యామ్నాయని చూప కుండా కాలనీని ఖాళీ చేయాలని చెప్పడం సమంజసం కాదన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించి నివాసయోగ్యంగా తయారు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నిర్ణయం అనాలోచితం:ఎబివిపి

విశాలాంధ్ర-నెల్లూరు: జాయింట్ అకౌంట్ యొక్క నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి - ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి వసతి దీవెన, విద్యా దీవెన జమ చేయడంలో విద్యార్థి మరియు తల్లిదండ్రులతో కలిసి జాయింట్ అకౌంటు చేపించాలన్న ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవసతి దీవెన, విద్యా దీవెన అర్హుల యొక్క జాబితాను తగ్గించాలని ఉద్దేశంతో ప్రభుత్వము చేస్తున్న కుట్రలో భాగంగా వసతి దీవెన, విద్యా దీవెన జమ కావాలంటే 24వ తేదీ లోపు విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి జాయింట్ అకౌంట్ చేసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వం తీసుకురావడం సరైనది కాదని, ప్రచార ఆర్భాటాలకు రాజకీయాలకు విద్యార్థులను బలి చేయడం సరైనది కాదని ప్రభుత్వం ఈ యొక్క నిరణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్న సోమిరెడ్డి,

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు పురందరేశ్వరి:కాకాని

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వంపై పచ్చ పత్రికలు విషం కక్కుతున్నాయి.. మిడిమిడి జ్ఞానంతో సోమిరెడ్డి మాట్లాడుతున్నారుసోమిరెడ్డి ప్రకటన చేస్తారు. తర్వాత రోజు ఈనాడులో కథనం వస్తుందిసోమిరెడ్డి ఏ పేజీలో ఎక్కడ ఏమి రాయమని స్క్రిప్ట్ ఇస్తే దానినే రాస్తున్నారు100 మంది సోమిరెడ్డిలు లక్ష మంది రామోజీలు వచ్చి అవాస్తవాలు ప్రచారం చేసిన ఏమి చేయలేరు. రాష్ట్రంలో ప్రతి రైతును ఆదుకునేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం 20 ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్న వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది మంచి నిర్ణయాన్ని హర్షించ లేని పచ్చ పత్రికలు విషం కక్కుతున్నారురాష్ట్రంలో కరవు మండలాలను ఏ విధంగా ప్రకటిస్తారనే విషయం టిడిపి నేతలకు అర్థం కావడం లేదుదీనికి కేంద్ర మార్గదర్శకాలు ఉన్నాయి.ఎన్నో అంశాలను పరిగణన లోకి తీసుకుని కరవును నిర్ధారిస్తారు.ఈ నిబంధనలకు అనుగుణంగా కరవు మండలాలను ప్రకటించారు.కానీ నిత్యం ఏదో ఒకటి తప్పుడు కథను రాస్తూనే ఉన్నారుపురందేశ్వరికి నెల్లూరు లో ఎన్ని కాలువలు ఉన్నాయో తెలీదు.రెండు కాలువలకు నీళ్లు ఇచ్చారని ఆమె చెప్పింది.మొదట జిల్లాలో కాలువలు ఎన్ని ఉన్నాయో తెలుసుకోవాలిఆమె తెలుసుకుని మాట్లాడి ఉంటే బాగుండేదిసోమిరెడ్డి లాంటి వాళ్ళు రాసిస్తే చదివినట్లుందినెల్లూరు జిల్లాలో టిడిపి నేతలు చెప్పినట్లు పచ్చ మీడియా లో వార్తలు వస్తున్నాయి.తప్పు లేని దాన్ని తప్పుగా ప్రచారం చేస్తున్నారుప్రజలు అన్నీ గమనిస్తున్నారు..వాస్తవాలు వారికి తెలుసు..రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోంది..ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం స్పందిస్తోంది. టిడిపి.జనసేన లుకింది స్థాయిలో కొట్టుకుంటున్నాయి. జిల్లాలో సాగునీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూస్తాం అని మంత్రి కాకాని తెలిపారు

నృత్య కళా నిలయంకు విరాళం అందజేత

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర కుమార్తె లిఖిత నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయంకు రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు శుక్రవారం రూ. 30 వేలు అందజేశారు. కళా నిలయం అద్దెకు సంబంధించి, హామీ ఇచ్చిన ప్రకారం రూ. 30,000 బిఎమ్మార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. నృత్య కళా నిలయం నిర్మాణం జరిగే వరకూ నృత్య కళా నిలయానికి అవసరమైన అద్దెను బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా చెల్లిస్తామని తెలియజేసిన బీద మస్తాన్ రావుకి సంయుక్త నృత్య కళా నిలయం ద్వారా హృదయ పూర్వక ధన్యవాద ములు తెలియచేస్తున్నామని తెలిపారు.

పలు వివాహ కార్యక్రమంలో కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం నాయకులు కావ్య కృష్ణారెడ్డి శుక్రవారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామంలో ఉప్పలపాటి నాగభూషణం -పెంచలమ్మ కుమారుడు వివాహం సందర్భంగా వారి నివాసంలో జరిగిన నలుగు కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమారుడు నాగేంద్ర ను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన వడ్లమూడి భాస్కర్-సులోచన కుమార్తె నలుగు కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమార్తె నాగమణి ని ఆశీర్వదించారు. బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామ టిడిపి నాయకులు స్వర్ణ కొండపనాయుడు - మాధవి కుమారుడు వివాహం సందర్భంగా వారి నివాసంలో జరిగిన నలుగు కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమారుడు మురళీకృష్ణ ను ఆశీర్వదించారు. అదే గ్రామంలో ఇటీవల వివాహం అయిన తుమ్మల రమణయ్య కుమారుడు శ్రీనివాసులు నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వైసీపీనీ బంగాళాఖాతంలో కలపటం ఖాయం

- ముచ్చు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పాలనలో మోసపోయిన ప్రజలు రాబోవు ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపటం ఖాయమని టిడిపి ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలోనే బీసిలకు సంక్షేమం, సమన్యాయం జరిగిందని నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో బీసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. బడుగు బలహీన వర్గాలకు ఎస్సి ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమాన్ని అందించే ఏకైక నాయకుడు చంద్రబాబు అని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం సైకిల్ స్పీడ్ కి ఫ్యాను కు రెక్కలు ఊడి కింద పడటం ఖాయమని అన్నారు.

ముందు బయటకు నడవండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మా మీదనే వార్తలు రాస్తారా అంటూ సంబంధంలేని ఓ మహిళ పాత్రికేయులపై జులుం ప్రదర్శించింది.ముందు ఇక్కడ నుండి బయటకు నడవండి అంటూ పళ్ళు కొరికింది.విలేకర్లయితే ఎవరికి గొప్ప రా అంటూఆమె కోపాన్నంతా వెళ్లగక్కారు . విద్యార్థినిపై టీచర్ దాష్టీకం అనే కథనం న్యూస్ మేట్ దినపత్రికలో గత మూడు రోజుల నుండి ప్రచురితమవుతున్న సంగతి తెలిసిందే. ఆ సంఘటనకు సంబంధించి బాలికా సదన్ బృందం శుక్రవారం అభ్యుదయ స్కూలుకు వెళ్లి సంఘటనకు బాధ్యురాలైన టీచర్ తో వాదనకు దిగారు. అదే సమయంలో బాలికాసదం టీచర్లు పాత్రికేయులకు సమాచారం అందించి అభ్యుదయ స్కూల్ కి రావలసిందిగా కోరారు. న్యూస్ మేట్ దినపత్రిక , విశాలాంధ్ర దినపత్రిక విలేకరులు అభ్యుదయ స్కూల్ దగ్గరకు వెళ్లారు. స్కూలు ప్రాంగణంలో నిలబడి ఉన్న అభ్యుదయ స్కూలు ప్రధానోపాధ్యాయుల కుమార్తె పాత్రికేయులపై జులం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. వార్తలు రాసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు, మీ ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తారా అంటూ తనదైన బానిలో విరుచుకుపడ్డారు.మాకు రాజకీయ అండదండలున్నాయని పెద్ద పెద్దగా కేకలు వేసింది. ఆమె నారాయణ స్కూల్లో గతంలో ప్రిన్సిపాల్ గా పని చేసినట్లు సమాచారం. ఆమె ఎవరు ఎందుకలా మాట్లాడుతు న్నారని హైస్కూలు హెడ్మాస్టర్ ని పాత్రికేయులు ప్రశ్నించగా ఆమె తన కూతురేనంటూ చెప్పుకొచ్చారు.

ఇ చ పే ది స ర ప్ర ర ఉ బ బ

ఏఎస్ పేటలో డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభిస్తాం

ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: మండల కేంద్రమైన ఏఎస్ పేటలో డ్రైనేజీ కాలువలు నిర్మాణాలు నెల రోజుల్లో ప్రారంభిస్తామని ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ రంగ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన తన కింది స్థాయి అధికారులతో కలిసి ఏఎస్పేట సర్పంచ్ భర్త జిలానీ భాష, స్థానిక అధికారులుతో అక్రమణాలను తొలగించిన వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన 60 లక్షల రూపాయల నిధులను ఏఎస్పేట డ్రైనేజీ కోసం ఉపయోగించనున్నట్లు తెలిపారు. కాలువలు నిర్మాణానికి తరచూ సర్వేలకే అధికారులు పరిమితమయ్యారని కచ్చితంగా ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో తెలపాలన్నారు.కచ్చితంగా నెలరోజుల్లోపు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు ఏఈ భవాని, సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో స్వాములకు అన్నదానం,బిక్ష దానం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీకమాసం మొదలు ఈనె ల 14 వతేదినుండి మండలం (41)రోజులు మాలధరించి, దీక్ష బూనిన స్వాములకు మధ్యా హ్నం అన్నప్రసాదం,రాత్రి బిక్ష ప్రసాదం ఉభయదాతలచే అన్నదానం,బిక్ష దానం కార్య క్రమము నిర్వహించుచున్నారు. స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని తంబీశెట్టి శ్రీనివాస్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమము మండలం రోజులు ఉభయకర్తలచె వారి దాతృత్వంతో మాల ధరించి దీక్ష బూనిన స్వాములకు మండల దీక్షల్లో వున్న స్వాములకు అన్నదానం, బిక్షదానం చెయడం ఎంతో పుణ్యకార్యామని,ఈ అన్నదానం లో అందరు తమవంతు సహాయ సహకారాలు అందజెయా లని,మీరు కూడా భాగస్తులు కావాలని దేవుని కృపాకటాక్షలు వెల్లవేళాల కలగాలని తెలియ జెస్తున్నాము.

ప్రత్యామ్యాయ పంటల వైపు సాగుపై అవగాహన

విశాలాంధ్ర-ఓలేటివారి పాలెం: వలేటివారి పాలెం మండలంలోని పొకురు గ్రామ రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి ప్రత్యామ్నా యంగా సాగు పంటలలైన ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ నేషనల్ బ్యూరో ఆఫ్ సాయిల్ సర్వే అండ్ ల్యాండ్ ప్లానింగ్ బెంగళూరు మరియు డాక్టర్ జి ప్రసాద్ సీనియర్ సైంటిస్ట్ కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా వేసుకోవలసిన పంటలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ మరియు మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ మరియు గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులు వై సుష్మ, ఖాదర్ బాషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థలు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండంలోని ఆనెమడుగు పంచాయితీ మొండిదిన్నెపాలెం గ్రామంలో మైనర్ బాలికకు వివాహం జరుపుతున్నట్లు సమాచారం తెలుసుకున్న నెల్లూరు జిల్లా సిఏసిఎల్ కన్వీనర్ అబ్దుల్ అలీమ్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు షేక్ ఖాదర్‌భీ, బ్రహ్మయ్య, కావలి అంగన్‌వాడీ అధికారులు ఏసిపిఓ శారద, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, మొండి దిన్నెపాలెం సచివాలయ సిబ్బందితో కలిసి శుక్రవారం బాల్య వివాహానికి సన్నాహాలు జరుపుకుంటున్న ఇంటివద్దకు వెళ్ళారు. బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను వివరించారు. వారి కుటుంబ సభ్యులకు బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అలా చేసిన వారిని, పెళ్ళికి హాజరైన వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు ఉంటాయని మైనర్ బాలిక తల్లిదండ్రులకు, బంధువులకు, తెలియచేసారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులకు, గ్రామస్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. దీంతో మైనర్ బాలిక తల్లిదండ్రులు సమ్మతించి తాము మైనర్ తీరిన తర్వాత వివాహం చేస్తామని తెలియచేసి లిఖితపత్రాన్ని అందచేసారు.

ఏఎస్పేట ఇన్చార్జి తాసిల్దారుగా సతీష్



విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్పేట తాసిల్దార్ గా పనిచేస్తున్న హనుక్ బాబు సెలవు పై వెళ్లడంతో డ్యూటీ గా పని చేస్తున్న సతీష్ కుమార్ ను ఇంచార్జ్ తాసిల్దారుగా ఉన్నతాధికారులు నియమించారు. అమెరికా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

మా భూములు మాకు ఇప్పించండి

కలెక్టర్‌కు దళిత రైతులు విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: మా భూములను మాకే ఇవ్వండి అంటూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని కనపర్తిపాడు గ్రామానికి చెందిన దళిత రైతులు మునునూరు చిన్నయ్య మేకనూరు నరసింహ ఏలూరు శ్రీనివాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు విలేకరు లకు వెల్లడించారు. తమ కుటుంబ జీవనాధారం కోసం ప్రభుత్వం సీలింగ్ భూములు ఇవ్వడం జరిగిం దని, అయితే తాము ఒక వ్యక్తికి కౌలుకు భూములను ఇచ్చామని తెలిపారు. కౌలుకు తీసుకున్న ఆ వ్యక్తి కొద్దిరోజుల పాటు కొద్దికొద్దిగా మా భూములకు సంబంధించి కౌలు ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత కౌలు ఇవ్వడం ఆపివేసి ఇప్పుడు మా భూములను వాళ్ళభూములు అంటూ అడ్డం తిరుగు తున్నారని దళిత రైతులు వాపోయారు. ఈ విషయమై తామందరము కలెక్టర్కు స్పందనలో చెప్పుకోవడం జరిగిందని కాని ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం లేదన్నారు. భూములను ఇకనైనా అధికారులు స్పందించి తమకు ఇప్పించాలని భూములకు చెందిన దళిత రైతులు జిల్లా అధికార యంత్రాంగంకు మొరపెట్టుకున్నారు.

పాఠశాలగా గుర్తింపు రావడం హర్షనీయం

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ తో కృతజ్ఞతలు తెలిపిన నారపరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నారపరెడ్డి సీతారామి రెడ్డి పేరు మీదుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి.మా గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలకు జిల్లా పరిషత్ పాఠశాలగా మార్పు చేయడంపై గ్రామ సర్పంచ్ నారపరెడ్డి జాంబవతి, మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సహరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పలువురు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ప్రస్తుత ప్రతిపక్షం గతంలో అధికార పక్షంలో ఉన్న పరిస్థితుల్లో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని పాఠశాల ను నిలబెట్టేందుకు నారపరెడ్డి కిరణ్ రెడ్డి చేసిన కృషి మరువలేనిది. గ్రామంలో ఎలాగైనా పాఠశాలను ఎత్తివేయాలని గత ప్రభుత్వం ఆలోచన చేస్తే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి దృష్టికి మాజీ సర్పంచ్ కిరణ్ రెడ్డి తీసుకువెళ్లి పాఠశాలను నిలబెట్టడమే కాకుండా ఆయన తండ్రి పేరు మార్చేందుకు అహర్నిశలు కృషి చేశారు. పాఠశాలకు తమ తండ్రి పేరు పెట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన పడ్డ కష్టం ఫలితాన్ని ఇచ్చిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అక్కంపేట గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు కు చెందిన వృక్ష శాస్త్ర మరియు జంతు శాస్త్ర విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు వెంకటాద్రి పాలెంలోని జిల్లెలమూడి వెంకటేశ్వర్లు కు చెందిన ఆర్గానిక్ ఫార్మింగ్ పంట పొలాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఐదు ఎకరాల్లో రసాయనాల వాడకం లేకుండా ఆర్గానిక్ పద్ధతిలో సాగు అవుతున్న 15 రకాల కూరగాయల పెంపకాన్ని పరిశీలించారు. అనేక మెలకువల్ని వెంకటేశ్వర్లు గారి ద్వారా తెలుసు కున్నారు. అదే క్షేత్రంలో ప్రారంభిం చబడిన తేనెటీగల పెంపకం గురించి కూడా విద్యార్థిని విద్యార్థులు వెంకటేశ్వర్లు ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సాగు విధానం 365 రోజులు ఆదాయం ఇచ్చే విధంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాలలో ఆర్గానిక్ ఫామింగ్ ను ప్రకృతి వ్యవసాయ పద్దతులతో గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులచే ప్రాక్టీస్ చేయిస్తున్నామని కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి మరియు శ్రీ బాలు నాయక్ తెలిపారు. ఇటువంటి క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని తెలిపారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, శ్రీమతి డి. ఇంద్రజ మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రంధాలయ వారోత్సవాలలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు స్థానిక గ్రంథాలయ వారోత్సవా ల్లో భాగంగా నాలుగవ రోజు కవి సమ్మేళనం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ అంశంలో గురజాడ అప్పారావు, గుర్రం జాషువా ,కందుకూరి వీరేశలింగం పంతులు, నన్నయ్య, తిక్కన, ఎర్ర ప్రగడ వంటి గొప్ప వారి గూర్చి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ధనమ్మ సహాయకుడు వెంకటేశ్వర్లు గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు, ఎస్టీ, ఎస్‌సి,బిసి మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు,రాపూరు సచి వాలయ కన్వీనర్ మరియు వార్డ్ సభ్యురాలు ఎస్‌డి ఆరిఫా మరియు విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మానస దేవి ఆలయంలో కార్తీక శుద్ధ చవితి నాడు జరుపుకునే నాగుల చవితి వేడుకలు గ్రామస్తులు ముఖ్యంగా మహిళ భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థాన ప్రధాన అర్చకులు సిహెచ్ ప్రవీణ్ శర్మలు మాట్లాడుతూ దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక చవితి రోజున నాగుల చవితి పండుగ చేసుకోవడం ఆనవాయితీ అని వారన్నారు. ఈ పండుగ రోజున ఊరిలో ఉన్న దేవాలయాల్లో ఉన్న పుట్టల్లో లేదా గ్రామ శివార్ల లో ఉన్న పుట్టల్లో మహిళలు పాలు పోసి మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా నెట్ క్యాప్ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం జిల్లా బీసీ నాయకులు నెట్ క్యాప్ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు దాసరి భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలను మనుబోలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు వెంకట్, దాసరి భాస్కర్ గౌడ్ కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ వేడుకలు సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ను పరామర్శించిన చింతాల

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన జర్నలిస్ట్ మామిడాల సాయికుమార్ సతీ మణి మానస చెన్నై లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చేతికి సంబందించిన శస్త్ర చికిత్స చేయించుకొని కావలి గాయత్రి నగర్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా కావలి సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ కావలి నియోజకవర్గ ఇంచార్జి చింతాల వెంకట్రావు శుక్రవారం ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామ పంచాయతీ తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పాల నారాయణ కుమారుడి వివాహ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు బీద గిరిధర్, కావలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రూరల్ మండల టిడిపి ముఖ్య నాయకులు తాళ్లూరు మల్లికార్జున, జంపాని శీను, ఉప్పాల మాలకొండయ్య, మక్కి శ్రీహరి, పోసిన శీను, వాయిల శ్రీనివాసులు, తాత హరిబాబు, పెనుబాపల వెంకటేశ్వర్లు, పులి రమేష్, మురళి, మోర్ల సురేష్ గౌడ్, ఆలపాక రవి, దాసు, రఫీ, నాసిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలుకూరులో అఖిలభారత వారోత్సవాలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పలుకూరు గ్రామంలో అఖిలభారత 70వ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రవిచంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పబ్లిక్ ప్రవేటు సహకార సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. తొలుత సహకార పరపతి సంఘం యొక్క జండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు సహకార పరపతి సంఘం యొక్క ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి సుబ్బారావు, సొసైటీ సీఈవో శ్రీతేజ, బ్యాంక్ సూపర్వైజర్ సుధీర్ కుమార్, డి ఆర్ ఆఫీస్ సిబ్బంది వేణుగోపాల్, రియాజ్, మోహన్ రావు ,లక్ష్మీ ప్రసన్న సంఘ సభ్యులు, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

41వ డివిజన్లో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు ర్యాలీ

-పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయ డైరీ చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కార్యక్రమాన్ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి గురువారం ప్రారంభించారు.41 డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మిఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పార్టీ కార్పొరేటర్ లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు అనే అంశాన్ని ప్రజలకు వివరిస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అనంతరం డివిజన్లోనే సచివాలయం పరిధిలో పార్టీ జెండాను కార్యకర్తల హర్షధ్వనాలు మధ్య విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, ప్రదీప్ రెడ్డి, సుతారం సురేష్, వీరాచారి, కమలాకర్, ఏడుకొండలు, ప్రసాద్, వేలూరు గోపి, ప్రసాద్, శివన్న, సుధాకర్, కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, 35వ డివిజన్ అధ్యక్షులు యాకసిరి శరత్ చంద్ర, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, ఏఎంసి డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లుస్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

పేదలను ఇంత మోసం చేస్తారా.. ?

కొండి కందుకూరు లేఅవుట్ ను పరిశీలించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలం కొండికందుకూరు పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న అర్బన్ లేఅవుట్ ను తెలుగుదేశం పార్టీ నేతలు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. కందుకూరు పట్టణంలో నివసించే పేదలకు, పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలోని కొండి కందుకూరు వద్ద మూడేళ్ల క్రితం వైసిపి ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. కాగా, ఈ లేఅవుట్ ను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఇతర నాయకులు పరిశీలించి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. నేలపైనే బేస్మెంట్లు వేసి, నిర్మాణాలు ప్రారంభించడానికి గమనించారు. లేఅవుట్లో మూడు వంతులు నిర్మాణాలు మొదలు కాకపోగా, ఆ ప్రాంతమంతా చిల్ల చెట్లు మొలిచి చిట్టడవిని తలపించడాన్ని చూసి నేతలు ఆశ్చర్యపోయారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, పట్టణంలోని పేదలకు ఇంత దూరంలో పట్టాలు ఇవ్వడమే పెద్ద పొరపాటు అన్నారు. 6 కిలోమీటర్ల దూరం వచ్చి ఎక్కడో పొలాల మధ్య పట్టాలు తీసుకోవడానికి లబ్ధిదారులకు ఎంత మాత్రం ఇష్టం లేదన్నారు. అయితే స్థానిక నేతలు లబ్ధిదారులను మభ్యపెట్టి హడావుడిగా పట్టాలు పంపిణీ చేశారని చెప్పారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు వైసిపి ప్రభుత్వం చేతిలో ఘోరంగా మోసపోయారని నాగేశ్వరరావు అన్నారు. పట్టాలు తీసుకున్నవారు ఇక్కడికి వచ్చి నివసించే పరిస్థితులు లేవని, పైగా బేస్మెంట్లు స్థాయి నుంచే నాసిరకంగా నిర్మాణం ఉండడంతో ఇలాంటి ఇళ్లలో తాము నివసించలేమని లబ్ధిదారులు చెబుతున్నారని నాగేశ్వరరావు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో లబ్ధిదారులంతా వైసీపీకి, స్థానిక ఎమ్మెల్యే కు తగిన గుణపాఠం చెబుతారని నాగేశ్వరావు అన్నారు. దివి శివరాం గారు మాట్లాడుతూ రెండు సెంట్లు స్థలంలో నిర్మించే ఇంట్లో ఎలా నివసిస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ముందు చూపుతో, లేటెస్ట్ టెక్నాలజీ తో జి ప్లస్ త్రీ ఇళ్లు కట్టిస్తే... జగనన్న కట్టిస్తున్న అగ్గిపెట్టె ఇళ్లను చూసి జనం నవ్వుకుంటున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేతగాని పరిపాలనకు జగనన్న కాలనీలు పెద్ద నిదర్శనమని తెలిపారు. వైసిపి నేతలకు దోచు కోవటం తప్ప మరొకటి తెలియదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని శివరాం అన్నారు.

ఈ ప్రభుత్వం మాకొద్దు అంటున్న ప్రజలు:మాజీ మంత్రి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరం 44,46 డివిజన్ ల్లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. నారాయణకిడివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు డివిజన్లో పర్యటిస్తూబాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను దుకాణాలకు, ఇంటింటికి పంపిణీ చేస్తూవైసీపీ అరాచక పాలనను తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రినారాయణ మీడియాతో మాట్లాడుతూమేము చేసిన అభివృద్ధి గురించి ప్రజలే గుర్తు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎవరిని కదిలించినాఈ వైసీపీ ప్రభుత్వం మాకొద్దనితెలుగుదేశం ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకోవడం ఆనందంగా తెలిపారు. 2024లో ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని తెలుగుదేశం ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిమాట్లాడుతూడివిజన్లోఏగడపకు వెళ్లినాఏషాపుకెళ్లినా.ఈ సారి తెలుగుదేశంకే ఓటు వేస్తామని ప్రజలు చెప్పడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నారాయణఅవసరంలేదనేను చాలునీకు దమ్ముంటే రానీ అవినీతి, నగరాభివృద్ధిపైన చర్చకు సిద్ధం అంటూ అనిల్ కి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ,44వ డివిజన్ అధ్యక్షుడు బుడి ఏడుకొండలు,ఇంచార్జ్ దర్శి హరి కృష్ణ,వైస్ ప్రెసిడెంట్ రియాజ్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం..క్లస్టర్ ఇంచార్జ్ పిట్టి సత్యనాగేశ్వరావు.. మక్కిన రమేష్ నాయుడు,సన్నే సాహెబ్.46వ డివిజన్ అధ్యక్షుడు కోకు మహిదర్ రెడ్డి..దశరథరామి రెడ్డి,మని కుమార్ రెడ్డిటిడిపి ముఖ్యనేతలు పాల్గొన్నారు

టిడిపి ప్రభుత్వ ఏర్పాటుకు కలసి కృషి చేద్దాం

-కిషోర్ కుటుంబ సభ్యులతో నారాయణ సతీమణి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వ ఏర్పాటుకు కలసి కృషి చేద్దామని, మాజీమంత్రి, నెల్లూరు నగర టిడిపి ఇంచార్జ్ పి.నారాయణ సతీమణి రమాదేవి అన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ నివాసంలోని, ఆయన కుటుంబ సభ్యులతో ఆమె భేటీ అయ్యారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేనలు కలిసి పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసి కృషి చేయాలని తదితర అంశాలను చర్చించారు. ఎన్నికలలోపు ప్రజా ఆదరణ పొందేల పలు కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రామస్థాయి నుంచి టిడిపి, జనసేన పార్టీలు బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని చర్చించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని, తదితర అంశాలను చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, శ్యామల, కవిత, లత, హైమా గౌరి పాల్గొన్నారు.

జగన్నాథ రథయాత్రను జయప్రదం చేయండి

- డాక్టర్ సుఖదేవ స్వామి మహారాజ్

విశాలాంధ్ర - కావలి : డిసెంబర్ 16వ తేదీ కావలి పట్టణంలో జరిగే జగన్నాథ రథయాత్రను జయప్రదం చేయాలని నెల్లూరు ఇస్కాన్ మందిరం పాలక వ్యవస్థ చైర్మన్ డాక్టర్ సుఖదేవ స్వామి మహారాజ్ పిలుపునిచ్చినారు. శుక్రవారం స్థానిక ఇస్కాన్ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సుఖదేవ స్వామి మహారాజ్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు నుండి కావలి పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఉత్సాహంగా, వివిధ ప్రాంతాల్లో ఊరేగింపును ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ ఏడాది కూడా డిసెంబర్ 16న ఆర్.ఎస్.ఆర్ కళ్యాణ మండపం నుండి రథయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. కావున భక్తులు విరివిగా ఈ రథయాత్రలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరన్నారు. రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఇస్కాన్ టెంపుల్ ప్రచార కర్త చంద్ర శేఖర స్వామి, డాక్టర్ మాధవరెడ్డి, నల్లూరి రవికుమార్, వెంకటసుబ్బయ్య, రమేష్ రెడ్డి, ముడిగండ్ల మాలకొండారెడ్డి, బొగ్గవరపు సత్య, గోపికృష్ణ, బొచ్చు వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ అకౌంట్ పేరుతో

ప్రభుత్వం వేధించడం మానుకోవాలి

- ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఏబీవీపీ కావలి పట్టణ కార్యదర్శి దావులూరి మనువర్ధన్

విశాలాంధ్ర - కావలి: జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనకు విద్యార్థి, అలాగే కుటుంబ సభ్యులతో జాయింట్ అకౌంట్ ఉండాలని ప్రభుత్వం వేధించడం మానుకోవాలని ఏబీవీపీ కావలి పట్టణ కార్యదర్శి దావులూరి మనువర్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి దీవెన, విద్యా దీవెన అర్హుల జాబితాను తగ్గించాలని ఉద్దేశంతోప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగా జాయింట్ అకౌంట్ కార్యక్రమం చేపట్టారని అన్నారు. వసతి దీవెన, విద్యా దీవెన జమ కావాలంటే 24వ తేది లోపు విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి జాయింట్ అకౌంట్ చేసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వం తీసుకురావడం సరైనది కాదని, ప్రచార ఆర్భాటాలకు, రాజకీయాలకు విద్యార్థులను బలి చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని, పాత విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఎట్టకేలకు తుమ్మల దొడ్డి కాలువ పరిశుభ్రత

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు లోని 32 వీధులు నీరు పోయే తుమ్మల దొడ్డి కాలువను శుక్ర వారం పంచాయతీ కార్మికులు తుమ్మల దొడ్డి కాలువ లో గల బురద ను కంప్లీట్ గా క్లీన్ చేయ దం జరిగిందని ఆర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనభి తెలియజేసారు.ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడు తు రాపూరు పంచాయతీ సెక్రట రీకి నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వారికిఆర్ట్ వెల్ఫేర్ సంస్థ కృతజ్ఞతలు తెలుపు తుం దని,ఐతే తుమ్మల దొడ్డి రోడ్డు సైడ్ తూమ్ చిన్నది కావడం తో తూమ్ లో టెలిఫోన్ వైర్స్ చెత్త చెదారం ఉన్నాయి. రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు తుమ్మల దొడ్డి తూమ్ (రోడ్డు సైడ్) చాలా పెద్ద తూమ్ గా పంచాయతీ నిధుల తో కట్టిస్తే 32 వీధుల వర్షపునీ రు తుమ్మల దొడ్డి కాలువ నుం చి వర్షపు నీరు ఎలాంటి అడ్డు లేకుండా మొఘల్ వీధి నుంచి వెళ్లుతాయని అధికారులు ప్ర త్యక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనభి విజ్ఞప్తి చేశారు.